మహిళా సాధికారత ప్రకటనలకే పరిమితం

ఏ.పీ మహిళా సమైక్య రాష్ట్ర నాయకులు జయలక్ష్మి

విశాలాంధ్ర- చిత్తూరు: మహిళా సాధికారత కేవలం ప్రకటనలకే పరిమితమైందని ఏపీ మహిళా సమాఖ్య నేత జయలక్ష్మి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయ నాయకులు మహిళా ఓట్లకు కోసం మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రకటనకే పరిమి తం అవుతుంది తప్ప ఆచరణలో మహిళా సాధికారత లేదని

2

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 9 మార్చి 2025

8 పేజీలు

.... నిరుద్యోగ భృతి ....

అందజేయాలి

- బడ్జెట్‌లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించక పోవడం సరికాదు

- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు

ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ నిరుద్యోగ భృతి ఇవ్వక పోవడం ,ఎన్నికల హామీ లను అమలు చేయడంలో కుటమి ప్రభుత్వం విఫలం చెందిందని బాబు గారు మెగాడీఎస్సీ ఎక్కడ, 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన మీరే మాట ఇచ్చి మాట తప్పుతారా అని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.

- వార్త మెయిన్ పేజీలో

మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం

– మహిళా సమాక్య జిల్లా ప్రధాన కార్యదర్శి నదియా పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తిరుపతి జిల్లా మహిళా సమస్య ఆధ్వర్యంలో గంధం నేని శివయ్య భవన్ లో ఉదయం 11 గంటలకు చిన్నం రత్నమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా సమాక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నదియా హాజరైనారు, జిల్లా కార్యదర్శి బి నదియ మాట్లాడుతూ మహిళ చట్టాలు ఉన్నవారికి చుట్టాలుగా మిగిలిపోయిన తప్ప మహిళలకు వరగబెట్టిందేమీ లేదని ఆమె చెప్పారు.గత ప్రభుత్వంలో గాని ఈ ప్రభుత్వంలో గాని మహిళల మీద ప్రతినిత్యం దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. అయినా పట్టించుకోని నాధుడే లేడు. అన్యాయం జరిగిన మహిళలు పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇస్తే కంప్లైంట్ తీసుకుని మహిళలకు న్యాయం చేయాల్సిన పోలీసులు అన్యాయం వైపు నిలబడి కేసులను పారుమారు చేసి మహిళల పట్ల వివక్షత చూపుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మద్యం అమ్మి సొమ్ము చేసుకుంటుందని ప్రభుత్వమే మద్యం అమ్మడం సిగ్గుచేటని విమర్శించిన పాలకులే నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం షాపులు విపరీతంగా లైసెన్సులు ఇచ్చి పోలీసులే దగ్గరుండి అందిస్తున్నారు. ఈ మద్యం షాపుల మీద మహిళా సంఘాలు మహిళలు కుటుంబాలు విచ్ఛిన్నమైపోతున్నాయి పసిపిల్లలు మద్యం మత్తులో వారు ఎలా ప్రవర్తిస్తున్నారు వారికే తెలియని పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతున్నారు. కావున మద్యాన్ని నడిబజారులో కూరగాయలు అమ్మినట్లుగా మధ్యా హ్నం అమ్మడం సరైన పద్ధతి కాదని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరొక ముఖ్య నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ ఈనాడు మహిళలు స్వచ్ఛం దంగా ప్రభుత్వ విధానాల వ్యతిరేకంగా రోడ్ల మీద కొచ్చి మహిళలు ఉద్యమించడం మహిళ లకే గర్వకారణం అన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఈరోజు మనం జరుపుకోవ డానికి మనకు ముందు తరం వారు చాలా పోరాటాలు చేసి గాని ఈనాడు

2

నివాసాల మధ్య ...

మద్యం దుకాణం తొలగించాలి

- వైన్ షాప్ బ్యానర్లు దగ్ధం
- షట్టర్లు మూసివేసి మహిళా సమాఖ్య నిరసన
- మహిళా దినోత్సవం నాడు మహిళల ఉగ్రరూపం

మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం తిరుపతిలో మహిళలు ఉగ్రరూపం ప్రదర్శించారు. సాయినగర్ లో నివాస ప్రాంతంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల వద్ద ఆందోళనకు దిగారు. బైరాగి పట్టెడ సిపిఐ కార్యాలయం నుండి తొలుత మహిళలు ప్రదర్శనగా వైన్ షాప్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. కొద్దిరోజులుగా ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్నప్పటికీ వైన్ షాప్ అక్కడే కొనసాగిస్తుండడంతో మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. షాపు బ్యానర్లు చించి వేసి దగ్ధం చేశారు.

- వార్త మెయిన్ పేజీలో

ఘనంగా అంతర్జాతీయ

మహిళా దినోత్సవ వేడుకలు

మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించేలా ప్రభుత్వం తోడ్పాటు : జిల్లా కలెక్టర్

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎంఎల్ఏ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించేలా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం స్థానిక తిరుపతి పట్టణం లోని కచ్చప్పి ఆడిటోరియంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినో త్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా ఎస్.వేంకటేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ.. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, మరియు ప్రవేశపెడుతున్న

2

ఓటేరు చెరువుకు తక్షణమే కంచె వేయాలి

- కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- చెరువుని కాపాడకుంటే ప్రజలను చైతన్యం చేసి పోరాటం చేస్తాం : రాజకీయ పార్టీ నేతల డిమాండ్

వార్త 2వ పేజీలో

మహిళా సాధికారత ప్రకటనలకే పరిమితం

(మొదటి పేజీ తరువాయి) ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అన్ని రంగాల లో మహిళలు ముందుకు దూసుకుపోతున్నారని మహిళా దినోత్సవం సందర్భంగా మనం మహిళలుగా గర్వపడాలని పిలుపు నిచ్చారు. మహిళలు ఎదుర్కొంటున్న మహిళలపై జరుగుతున్న దాడుల పైన మిస్సింగ్‌ల పైన మహిళపై జరుగుతున్న వేధింపులు పైన సంబంధిత పోలీసు యంత్రాంగం, ప్రభుత్వం దృష్టి సారించాలని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా దినోత్సవ కార్యక్ర మంలో కార్పొరేటర్ పుష్పలత, న్యాయవాది శాంతి, లెక్చరర్ మనోహరి, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వార్డెన్ సులోచన, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయ కులు కే.ప్రేమ, ప్రభావతి, కవితా రెడ్డి,ఉష, విజయ గౌరీ, కుమారి,రమాదేవి, కోమల, లతా రెడ్డి, దుర్గ, సుగుణ, తో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

హక్కుల కోసం ఉద్యమిద్దాం

(మొదటి పేజీ తరువాయి) ఈ హక్కులు మనకు దక్కలేదన్నారు. అందుకు ఉదాహరణ! 1857 మార్చి 8న అమెరి కాలోని వస్త్ర పరిశ్రమల్లో పనిచేస్తున్న వర్కింగ్ హ్యూమన్ మిల్లన్ పోరాటం చేసి, తాము పనిచేసే ఫ్యాక్టరీల్లో అమల్లో ఉన్న 16 పనిచారు 1908 మార్చి 8న మహిళలు ఓటు హక్కు కోసం న్యూయార్క్ నడివీధుల్లో నిరసన ప్రదర్శనలు చేశారు రష్యాలో 1917 మార్చి 8న విప్లవాత్మక రష్యన్ మహిళలు రొట్టె శాంతి కావాలంటూ డిమాండ్ చేస్తూ నిరసన సేపట్టారు ఈ పోరాటం తర్వాత రష్యన్ నియంత జార్ చక్రవర్తి పత్రం అయ్యాడు ఈ సంఘటనలో ప్రతి ఏడు మార్చి 8న ప్రపంచ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ పురుదు పోసు కోవడానికి కారణమయ్యాయి నిజానికి ఈ సంఘటనలో ప్రపంచ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ నిజమైన స్ఫూర్తిని సాటి చెప్తున్నాయి అని ఆయన అన్నారు. మీరంతా సంఘటితమై మహిళా హక్కులను సాధించుకునే అంతవరకు కలిసి ఉద్యమించాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, వారి కళాకారుల బృందం ,మహిళల మీద ప్రజా పాటలు పాడి మహిళను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహి ళలు, మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి , మంజుల, నగర కార్యవర్గ సభ్యులు, పి.లక్ష్మి,విజయ,హరిత,ప్రమీల,లత, లీలావతి, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి) పథకాలు అందరికీ తెలిసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నేడు జిల్లాలో అట్టహాసంగా నిర్వ హించడం జరిగిందని తెలిపారు. దాదాపు 30 ఏళ్ల కిందట మహిళలు ఆర్థికంగా ఎదిగేలా డ్వాక్రా సంఘాలను ప్రవేశ పెట్టారని తద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తూ వారి కుటుంబ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. దేశ చరిత్రలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే డ్వాక్రా సంఘాలు అతి పెద్ద నెట్ వర్క్‌గా రూపుదిద్దుకొని ప్రపంచ దేశాలు సైతం దీనిని అవలంబించేలా పలు దేశాలు మన దేశం వైపు చూసేలా మన రాష్ట్ర ప్రభుత్వం చేసినందుకు గర్వకారణంగా ఉందని అన్నారు. జిల్లాలో అన్ని రకాల వయస్సు గల మహిళలకు 60% పెన్షన్ పంపిణీ అందిస్తున్నారని, బ్యాంకు లింకేజి, స్త్రీనిధి ద్వారా అధిక సంఖ్యలో బ్యాంకు రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మన జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ,బాల్య వివాహాల శాతం ఎక్కువగా ఉందని, నివారణ దిశగా జిల్లా యంత్రాంగం కాకుండా, ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వారికి వారే మార్పు తీసుకు వచ్చేలా వారి వంతు కృషి చేయాలన్నారు. తిరుపతి నియోజక వర్గ శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ... నేడు మహిళా ఔన్నత్యాన్ని పెంపొందించేలా ప్రపంచవ్యా ప్తంగా మహిళా దినోత్సవ జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి మహిళలు కూడా నేడు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అన్ని రంగాలలో ముందున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 50% రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, రాష్ట్రంలో కూడా మహిళలు చట్టసభల్లో , వివిధ రంగాలలో రాణించేలా ముఖ్యమంత్రివర్యులు, ఉప ముఖ్యమంత్రి తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ మౌర్య, బి.సి కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్సి మునికృష్ణ, సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి , అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ రవి మనోహర్ ఆచారి, డి.ఎస్.పి శ్రీలత, మాజీ ఎం.ఎల్. ఏ సుగుణమ్మ, ఐసిడిఎస్ పిడి వసంత బాయి, డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి లోకనాథం, మహిళా సంఘాలు, సిడిపిఓ లు, విద్యా ర్థులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనం తరం వివిధ ప్రభుత్వ శాఖలు మరియు పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు, స్వయం సహాయక మహిళలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మోమెంటులు, శాలువాలు కప్పి సత్కరించారు. డిఆర్డిఎ తరపున ఉన్నతి, బ్యాంకు లింకేజి పిఎంఎ జె ఏవై చెక్కులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.

చెర్లోపల్లిలో ఉత్తమ సర్పంచ్ సుభాషిణికి పౌర సన్మానం



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం చెర్లో పల్లి గ్రామ పంచా యతీలో మహిళా దినో త్సవ వేడుకలు శని వారం ఘనంగా జరి గాయి. చెర్లోపల్లి పంచా యతీ సర్పంచ్ బి.సుభా షిణి ఢిల్లీలో ఉత్తమ సర్ప ంచ్ అవార్డును స్వీకరించినందున గ్రామస్తులు ఆమెను సత్కరించారు.గ్రామంలో జరిగిన అభివృద్ధిని గుర్తించిన భారత ప్రభుత్వం ఉత్తమ సర్పంచ్ అవార్డును అందించి గౌరవించ డంతో గ్రామస్తులతో కలసి ఆమె సంబరాలు చేసుకు న్నారు.భారత ప్రభుత్వం తన కష్టాన్ని గుర్తించి అవార్డును అందించినందుకు సంతోషంగా ఉందని స్పష్టం చేశారు.గ్రామ అభివృ ద్ధిలో సహకరించిన ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలి పారు. అనంతరం సర్పంచ్ సుభాషిణితో పాటు ఆమె భర్త శుభగిరి నాయుడులను పూల మాలలతో ఘనంగా సత్కరించారు.అనంతరం గ్రామంలోని మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు.

శ్రీవారి తెప్పోత్సవాలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మార్చి 09వతేదీ ఆదివారం రాత్రి 07 గంటలకు తెప్పోత్సవాలు ప్రారంభమవుతాయి. 13వ తేది వరకు ప్రతిరోజూ రాత్రి 07 నుంచి 08 గంటల వరకు స్వామి, అమ్మవార్లు పుష్కరిణిలో ఆనందవిహారం చేస్తారు. ప్రతి ఏటా ఫాల్గుణ మాసంలో శుద్ధ ఏకాదశినాడు ప్రారంభమయ్యే తెప్పోత్సవాలు పౌర్ణమి వరకు జరుగుతాయి.ఇందుకోసం ఇంజినీరింగ్ అధికారులు తెప్పను సిద్ధం చేసి విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. స్వామి పుష్కరిణిని అందంగా అలంకరించారు. తెప్పచుట్టూ నీటిజల్లులు(షవర్) వదేలా ఏర్పాట్లు చేశారు. తెప్పోత్సవాల్లో అలంకరణ కోసం సాంప్రదా య పుష్పాలు, కట్ ఫ్లవర్స్ వినియోగిస్తారు. అదేవిధంగా, నిఘా మరియు భద్రతా సిబ్బంది ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారుతెప్ప అనగా పడవ, ఓడ. ఓడలో సుఖాశీనులైన శ్రీవారిని కోనేటిలో విహారం చేయించడాన్నే తెప్పోత్సవం అంటారు. తెప్పోత్సవాలను తమిళంలో 'తిరుపల్లి ఓడై తిరునాళ్', తెలుగులో 'తెప్ప తిరునాళ్లు అంటారు. తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుండి జరుగుతున్నాయని తెలుస్తోంది. శ్రీ సాళు వ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో "నీరాళి మండపాన్ని" నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన శ్రీ తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. వేసవి ప్రారంభంలో పున్నమి రోజుల నాటి వెన్నెల కాంతుల్లో చల్లని నీళ్లల్లో శ్రీ స్వామివారిని ఊరేగించే ఈ తెప్పోత్సవాలు భక్తులకు కనువిందు చేస్తాయి.తొలిరోజు సాయంత్రం శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీ రామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు మాడవీధుల ప్రదక్షిణంగా ఊరేగుతూ వచ్చి పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు విహరిస్తారు. ఇక శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పపై మూడో రోజు మూడు చుట్లు, నాలుగో రోజు ఐదు చుట్లు, ఐదో రోజు ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షిస్తారు.(ఆర్జిత సేవలు రద్దు) తెప్పోత్సవాల కారణంగా మార్చి 09, 10వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 11, 12, 13వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

కడా ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - కుప్పం : మహిళా సాధికారతకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళికలు రూపొందిస్తున్నారని కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా కుప్పం ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ పి డి వికాస్ మర్మత్, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ప్రత్యేక ఆకర్షణగా మిస్ యూనివర్స్ ఏ పి చందన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడ పిడి మాట్లాడు తూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్త్రీ సాధికార తకు కృషి చేస్తున్నారని,ప్రత్యేకించి కుప్పంలో మహిళలు వివిధ రంగాలలో అభివృద్ధికి ప్రణాళికలురూపొందిం చారన్నారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. కుప్పంలో మొదటిసారిగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నామని, ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం జరుపుకుం టామన్నారు. మహిళామణులు అధిక శాతం పూల వ్యాపారం చేస్తున్నారని, సరియైన మార్కెట్ లేదని, మార్కెట్ ఏర్పాటు చేసి ఆర్థికాభివృద్ధికి చర్యలు చేపట్టడం జరుగు తుందని, రవాణా ఖర్చులు తగ్గించడంలో భాగంగా బ్యాటరీతో నడిచే ఈ-సైకిల్ లు పంపిణీ చేశామని తెలిపారు. కుప్పంకు చెందిన మిస్ యూనివర్స్ ఏ పి చందనను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెప్మా ద్వారా బ్యాంక్ లింకేజీ కింద రూ.15.42 కోట్ల మెగా చెక్కును మహిళా లబ్ధిదారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మాజీ జెడ్ పి టి సి రాజశేఖర్, మాజీ ఎంపీ పీలు మునిరాజు, వెంకటేష్, శివశంకర్, నరేష్, ప్రజా ప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

శ్రీసిటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- సత్యవేడు: వివిధ రంగాల్లో మహిళల ప్రాధాన్యతను గుర్తిస్తూ శ్రీసిటీ మరియు స్థానిక పరిశ్రమలు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాయి. షార్ మహిళా శాస్త్రవే త్తలు,శ్రీసిటీ మహిళా ఉద్యోగులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకలను మమతా సన్నారెడ్డి, తిరుపతి ఏఎస్పీ బిహెచ్ విమలకుమారి,సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం షార్ సీనియర్ సైంటిస్ట్ లత ప్రారంభించారు.అతిథులకు సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి,శ్రీసిటీ విజయంలో మహిళా ఉద్యోగుల కీలక పాత్రను ప్రస్తావించారు. సమ్మిళిత, వివక్షత లేని,ఉద్యోగి కేంద్రీకృత విధానాలు కలిగిన శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ, మహిళలకు అనుకూల మరియు ప్రగతిశీల పని వాతావరణాన్ని పెంపొందించిందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన మహిళా ఉద్యోగులను ఉద్దేశించి విమలకుమారి, లత,మమతా సన్నారెడ్డి ప్రసంగిస్తూ ఇటీవలి కాలంలో వివిధ రంగాలలో స్త్రీల పాత్ర, ప్రభావం పెరుగుతోందని చెబుతూ,పలు అనుభవాలను పంచుకున్నారు. .శ్రామికశక్తిలో మహిళల కీలక పాత్రను ప్రస్తావిస్తూ, శ్రీసిటీ తయారీ పరిశ్రమలలో వీరిని ప్రోత్సహించేందుకు చేస్తున్న ప్రయత్నాలను కొనియాడారు.ఈ సందర్భంగా చర్చల్లో పాల్గొన్న పలువురు మహిళా ఉద్యోగులు వారి స్ఫూర్తిదాయక అనుభవాలను పంచుకున్నారు. అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతంలో పుష్కలమైన జీవనోపాధి అవకాశాలను కల్పించి, తమ ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వేడుకల్లో భాగంగా షార్ మహిళా శాస్త్రవేత్తలు శ్రీసిటీ పరిసరాలలో పర్యటించి పారిశ్రామిక ప్రగతిని పరిశీలించారు.స్థానిక హావెల్స్, పెప్సికో పరిశ్రమలను సందర్శించి, పారిశ్రామిక కార్యకలాపాలను వీక్షించారు.

12న జరిగే ఫీజుపోరును విజయవంతం చేయండి

- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 12వ తేదీన జరిగే వైఎస్ఆర్సీపీ ఫీజు పోరును విజయవంతం చేయాలని చంద్రగిరి నియోజక వర్గ వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తుమ్మలగుంటలోని చంద్రగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీకి అనుబంధ సంఘం విద్యార్థి విభాగం నేతలతో సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. దీంతో పిల్లలు, వారి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడుతు న్నారని, అలాగే నిరుద్యోగ భృతి ఇస్తామని ఏగనామం పెట్టడం తో నిరుద్యోగులు ఆగ్రహంతో ఉన్నారన్నారు. వారందరినీ కలుపుకుని 12న జరిగే ఫీజు పోరును విజయవంతం చేయాల్సి న బాధ్యత విద్యార్థి విభాగం నేతలపై ఉంటుందన్నారు. చంద్ర గిరి నియోజకవర్గం నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాల యంకు ఎక్కువ మందిని సమీకరించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ ఫీజు పోరుకు పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వ బాధితులతో కలసి కలెక్టర్ కార్యాలయంకు వచ్చేలా రావాలని, అన్ని మండలాల పార్టీ నేతలు, కార్యకర్తలను కూడా ఇందులో భాగస్వామ్యం చేసుకోవా లన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి విభాగం నేతలు ఓబుల్ రెడ్డి, చెంగల్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, శెంథిల్ కుమార్, వినోద్, వీర, నాగేంద్ర, సింగం తేజలతో పాటు మరికొందరు పార్టీ సానుభూతి పరులు పాల్గొన్నారు.

స్త్రీ లేకుంటే సృష్టేలేదు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పుత్తూరు : స్త్రీలు గౌరవించబడిన సమాజమే దేవతలకు నిలయమని,స్త్రీ లేకపోతే సృష్టే లేదని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకుంటారు ఈ సందర్భంగా శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో కళాశాల మహిళా సాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సభకు అధ్యక్షత వహించినటువంటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి గారు మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని తెలిపారు.మహిళలు సాధించిన విజయాలను గౌరవించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు పిల్లల, కుటుంబ అభివృద్ధిలో స్త్రీలు ప్రధాన పాత్ర వహిస్తారని, స్త్రీలు సాధించిన విజయాలను సమాజం గుర్తిస్తున్నదని ప్రిన్సిపాల్ తెలిపారు. స్త్రీ పురుష సమానత్వం కోసం మరింత కష్టపడాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.మహిళలు తన కలల్ని నిజం చేసుకోవడానికి,మహిళా సాధికారతను సాధించడానికి పురుషుల సహకారం కూడా ఎంతో అవసరం అని కళాశాల మహిళా సాధికార సంస్థ కన్వీనర్ డాక్టర్ కందేరి శ్రీదేవి అన్నారు.స్త్రీలపై ఎటు వంటి వివక్ష చూపకుండా లింగ సమానత్వాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని మహిళల హక్కులను గౌరవించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య, వి. వీరయ్య, కళాశాల మహిళా సాధికార సంస్థ కన్వీనర్ డాక్టర్ కందేరి శ్రీదేవి, డాక్టర్ ఆర్. బి.వాణిశ్రీ,డాక్టర్ ఏ.దేవకి, డాక్టర్ వి వాసవి,డాక్టర్ సుజన, డాక్టర్ గాయత్రి,డాక్టర్ సుజల స్వప్న స్మిత, డాక్టర్ సావిత్రి, డాక్టర్ పద్మావతి,డాక్టర్.వరలక్ష్మి,టి.నరసింహులు,శ్రీమతిగౌరీ,డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్హరిబాబుతదితరఅధ్యాపకులు,విద్యార్థినివిద్యార్థులుపాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

విశాలాంధ్ర - పాకాల : సమాజంలోని మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పాకాల సర్పంచ్ కస్తూరి పేర్కొన్నారు.స్థానిక పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలోశనివారం ఉదయం సర్పంచ్ కస్తూరి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మహిళ లు వంటింటికే పరిమితమయ్యేవారని నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని స్ఫూర్తిగా తీసుకొని గొప్ప స్థాయికి చేరుకునేందుకు ప్రతి మహిళ ప్రయత్నించాలన్నారు. మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. మండలంలోని వివిధ రంగాలలో సేవలందిస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య లత, సంఘమిత్రలు నందీశ్వరి, లత,గుణవతి , కార్యాలయ సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

భూముల రక్షణకు స్వామిత్వ

విశాలాంధ్ర - గూడూరు : భూముల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వామిత్వ కార్యక్రమం చేపట్టిందని డి.ఎల్.పి.వో వెంకట రమణ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాల యంలో గూడూరు డివిజన్ పరిధిలోని 8 మండలాల కు చెందిన పంచా యతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంట్ లకు స్వామిత్వ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో ఆస్తులపై స్పష్ట మైన యాజమాన్య హక్కులు కల్పించుటకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పారదర్శకంగా స్వా మిత్వను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గూడూరు ఈవో పిఅర్డి మోహన్, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర -పాకాల : స్థానిక పట్టణంలోని స్కై లైన్ ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో శనివారం ఉమెన్స్ డే ని ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల కరస్పాండెంట్ పాలకూరు నాగేంద్ర ఆధ్వర్యంలో ఉమెన్స్ డే ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ అంతర్జాతీయమహిళా దినోత్సవం అంటే సమానత్వం అని మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. అనంతరం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లులకి క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు . ఈ పోటీలలో పాల్గొని మొదటి బహుమతి పొందిన 5 మంది విజేతలకికి హాట్ బాక్సులు ,రెండవ బహుమతి పొందిన ఐదుగురుకి టీ సెట్ బాక్సులు అందజేశారు . అలాగే క్రీడలలో పాల్గొన్న 52 మందికి మెడల్స్ ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థులు మరియు విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామపంచాయతీ సచివాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. తుమ్మలగుంట గ్రామ పంచాయతీ సచివాలయంలో మహిళలచే కేక్ కటింగ్ చేయించి మహిళలు ఒకరికొకరు శుభాకాం క్షలు తెలుపుకున్నారు.మహిళలకు చాక్లెట్స్, స్వీట్లు పంచిపెట్టారు. భారతీయ సనాతన ధర్మంలో మహిళ గొప్పతనం మనందరికీ తెలుసు అన్నారు.మహిళల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత భారతదేశ నికే దక్కుతుందని టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బిరుదాల భాస్కర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, సిబ్బంది,తెలుగు దేశం పార్టీ నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పవన్ను విమర్శించే నైతిక అర్హత జగన్‌కు లేదు

విశాలాంధ్ర- సత్యవేడు: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శించే నైతిక అర్హత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేదని సత్యవేడు జనసేన మండల అధ్యక్షుడు రూపేష్ కుమార్ స్పష్టం చేశారు.శనివారం సత్యవేడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక స్థానం నుంచి 21 స్థానాలకు ఎదిగిన పవన్ కళ్యాణ్ ను 151 స్థానాల నుంచి 11 స్థానాలకు పడిపోయిన జగన్ విమర్శించడం తగదని హితవు పలికారు.గత ఐదేళ్లుగా జగన్మోహన్ రెడ్డి అనైతిక పరిపాలనపై ప్రజలకు తెలిసినంత వల్లే చిత్తుగా ఓడించారని ఆయన గుర్తు చేశారు.అసలు జగన్మోహన్రెడ్డిని గెలిపించిన పులివెందుల నియోజకవర్గ ప్రజలకు కూడా న్యాయం చేయలేకపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.తాడేపల్లి ప్యాలెస్లో కూర్చుని ప్రెస్ మీట్ లతో కబుర్లు చెప్పడం మానుకుని అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు.కాగా ఈనెల 14న పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.జనసేన పార్టీ ఆవిర్భవించి ఈ నెల 14 తో 12 సంవత్సరాలు చేసుకుంటున్న సందర్భంగా పిఠాపురంలో పెద్ద ఎత్తున జనసేన ఆవిర్భావ సభను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్న ట్లు వివరించారు.ఈ నేపథ్యంలో గోడ పత్రికలను ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షుడు హేమంత్ కుమార్,నాయకులు కుమార్,అనిల్ కుమార్,ధనుష్,శ్రీను, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవాంగ సంఘం ఆధ్వర్యంలో మహిళ సర్పంచులకు సన్మానం

విశాలాంధ్ర -సత్యవేడు: రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళా సర్పంచ్,మాజీ సర్పంచులకు ఘన సన్మానం జరిగింది.శనివారం మహిళా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వీనర్ గుత్తి త్యాగరాజు సూచనల మేరకు కో కన్వీనర్ శివానందం ఆధ్వర్యంలో పలువురు సభ్యులు సత్యవేడు మహిళ గ్రామ సర్పంచ్ మంజుల రమేష్,మాజీ మహిళా సర్పంచ్ పద్మావతి ధర్మారెడ్డి తదితరులకు సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రధానంగా మహిళలు ఎదుర్కొం టున్న అనేక సవాళ్లను అధికమించి ఆదర్శంగా నిలిచిన నేపథ్యంలో వీరికి దేవాంగ అభ్యుదయ సేవా సంఘం ప్రశంస పత్రాలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాంగ సంఘం సభ్యులు మునీశ్వరయ్య,హేమావతి, సుధ,జక్కల రామచంద్రయ్య ,ఆదిశేషయ్య,గీత, ధనలక్ష్మి,ప్రియ,జక్కల ప్రభావతి,కాంచన పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు: మెప్మా ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను గూడూరు పట్టణంలోని షాదీ మందిర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు డిఎస్పీ గీతా కుమారి ముఖ్య అతిథిగా పాల్గొని , పొదుపు సంఘ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలియడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ గీతా కుమారి మాట్లాడుతూఈ సమావేశంలో అన్ని వయసుకు సంబంధించిన మహిళలు వున్నారని, మీ ఇంటిలోని అన్ని పనులు పూర్తి చేసుకుంటూ, మీ చుట్టు ప్రక్కల సభ్యులకు అన్ని ప్రభుత్వ పధకాలు అందేలా పని చేస్తూ ఎంతో అభివృద్ధి చెందుతున్నారని కొనియాడారు .మీ పరిధిలో వచ్చే సమస్యలను మీరే పరిష్కరించుకొనేలా మనం అందరం కలసి ఇక ముందు పని చేద్దామని పిలుపునిచ్చారు.అనంతరం డిఎస్పీ గీతా కుమారిని ఘనంగా సన్మానించారు.అనంతరం మెప్మా సిబ్బందికి డిఎస్పీ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో మెప్మాసిబ్బందిపెంచలయ్య, కమ్యూనిటీ ఆర్గనైజేర్లు చందన, లత, ఉష, లక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

విశాలాంధ్ర - పుత్తూరు : నగిరి నియోజవర్గం మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు యం. నిషీధ రాజు చెప్పారు. అంతర్గాతీయ మహిళా.దినోత్సవాన్ని పురస్కరించుకొని పుత్తూరు మండలం లో హిమజ డిగ్రీ కాలేజ్ నందు మహిళా దినోత్సవాన్ని కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యం నిషీధ రాజు పాల్గొన్నారు,నిషీధ రాజు మాట్లాడుతూ ఇంటికి, సమాజానికి వెలుగునిస్తున్న మహిళలు ప్రస్తుతం పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు ఇదే ఒరవడి కొనసాగిస్తూ మరింత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నగిరి నియోజవర్గం పుత్తూరు మండలం బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు భువనేశ్వరి మాట్లాడుతూ మహిళలు ఇంటిని దిద్దుకో వడమేగాక కొంత సామాజిక సేవా దృక్పదం కూడా కలిగిఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హిమజ డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు బలికిష్ అవంతి శిల్పా, అరుణ సన్మానించారు. మరియు, పుత్తూరు మండలం బీజేపీ మహిళా మోర్చా నాయకులు తులసి, వరలక్ష్మి, జి పుష్ప, వనిత, గీత, హమాస, విజయమ్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి : మయూరి శ్యామ్ యాదవ్

విశాలాంధ్ర - గూడూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ బి.శ్యామసుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) దాతృత్వంతో గూడూరు రెండవ పట్టణంలోని మినీ గురుకులం నందు అక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బందికి వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. మినీ గురుకులం హెచ్ ఎం మేరీ ప్రియత మాట్లాడుతూ మహిళల పట్ల గౌరవంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న మయూరి శ్యామ్ యాదవ్ కు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ స్రీ లేకపోతే జననం లేదు , స్రీ లేకపోతే గమనం లేదు స్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు , స్రీ లేకపోతే అసలు సృష్టి లేదు అని తెలిపారు. మహిళలు స్వశక్తి తో ఎదిగి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మినీ గురుకులం హెచ్ఎం మేరీ ప్రియత , లావణ్య , లలిత , చంద్ర , నాగూరమ్మ ,వనమ్మ, కల్పన,యన్.రమణమ్మ ,పద్మ ,విద్యార్థినిలు ,తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన పది పశ్నాపత్రాలు

విశాలాంధ్ర -చిత్తూరు: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈనెల 17 వ తేదీ నుండి ప్రారంభమవు తున్న నేపథ్యం లో శనివారం ప్రశ్నాపత్రాలు జిల్లా కు చేరుకున్నాయి.జిల్లా కేంద్రం నకు చేరుకున్న ప్రశ్నా పత్రాలను జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్,డిఈ ఓ వరలక్ష్మీ. పరిశీలించారు.స్ట్రాంగ్ రూమ్ గా ఉన్న డీఈఓ కార్యాలయం పక్కన గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పోలీసు బందోబస్తు నడుమ ప్రశ్నాపత్రాలను భద్రపరిచారు.అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు సంబంధించిన పోలీస్ స్టేషన్లకు ప్రశ్నా పత్రాలను తరలించారు.

ఆర్‌టీసీ ఉద్యోగులకు సన్మానం

విశాలాంధ్ర - తొట్టంబేడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వసుపులేటి శ్రీనివాస్ కుమార్, జీపీఎస్ ఆచారి, లింగమూర్తి, కుప్పయ్య, గోవర్ధన్, సునీల్, ఎమ్మెస్ మణ్యం, ఎం శాంతమ్మ, గురవమ్మ, రాజ్యలక్ష్మి, భవాని, ఉష, నిర్మలమ్మ, నిర్మల, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు సత్కారం

విశాలాంధ్ర - తొట్టంబేడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నేతలు శనివారం తొట్టంబేడు పోలీసు స్టేషనులో పనిచేసే ఉష, శారద, ఆయేషా అనే మహిళా పోలీసులను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, మండల అధ్యక్షులు సురేంద్రరెడ్డి, నాయకులు షేక్ అన్వర్, షేక్ జూమ్లేషా, షేక్ సలీం, బంగారి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు తావు లేకుండా చర్యలు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: రూరల్ మండలం తుమ్మలగుంట పంచాయతీలో ప్రజల నీటి అవసరం తీర్చే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు, వేసవికాలం ప్రారంభం అవడంతో తాగునీటి సమస్యను తీర్చే దిశగా తుమ్మలగుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు, వాణిజ్య విభాగం రాష్ట్ర నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి, కూటమి నాయకుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శితో కలసి తాగునీటి బోర్లను, పైపులైన్లను శనివారం పరిశీలించారు. పైపు లైన్‌తో పాటు అవసరమైన చోట కొత్త బోర్లను వేసి నీటి ఎద్దడి తీర్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరం అయితే నీరు ఉన్న చోట బోర్లు వేసి పైపులైన్‌కు కలిపి సరఫరా చేయడం జరుగుతుందని, గ్రామ పంచాయతీ పరిధిలో త్రాగునీటి సమస్యకు తావు లేకుండా పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బిరుదాల భాస్కర్ రెడ్డి తెలిపారు.

మహిళలు మరింత చైతన్యవంతులై ముందుకు సాగాలి

మహిళా దినోత్సవ కార్యక్రమంలో పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్

విశాలాంధ్ర - పలమనేరు: మహిళలు మరింత చైతన్యవంతులుగా రాణించాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగడానికి నాడు బీజం వేసింది స్వర్గీయ నందమూరి తారక రామారావు టీడీపీనేనన్నారు. మహిళలను ఆర్థికంగా రాణించడానికి దేశంలోనే డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది టీడీపీ ప్రభుత్వమని, మహిళలకు రాజకీయ హక్కు కల్పించి 33శాతం రిజర్వేషన్ ద్వారా స్థానిక సంస్థలందు అవకాశం కల్పించిన ఘనత కూడా టీడీపీదేనన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘులకు రూ.10.58కోట్ల మెగా చెక్కును అందించారు. కార్యక్రమాల్లో బాలాజీ కో ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, మున్సిపల్ కమిషనర్ రమణ రెడ్డి, మెప్మా మేనేజర్ బాబాలతో పాటు కౌన్సిలర్లు సునీత నాగరాజు, కిరణ్, బీఆర్‌సీ కుమార్, నాయకులు ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, ఖాజా పీర్, చాంద్ భాషా, మదన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రాజ్‌కుమార్ హెచ్చరించారు. దుకాణదారులు రోడ్లపై బోర్డులు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా షాపు యజమానులు సహకరించాలని సూచించారు. పలు దాకాణదారులకు జరిమానా విధించినట్లు తెలిపారు. ఏఎస్ఐ గోవిందరాజు, సిబ్బంది పలువురు ఉన్నారు.

ఫీజు పోరును జయప్రదం చేయండి

- మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ

విశాలాంధ్ర - పలమనేరు: ఈ నెల 12న వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన 'ఫీజు పోరు'ను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపునిచ్చారు. శనివారం పలమనేరు వైసీపీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలసి 'ఫీజుపోరు' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటే గౌడ మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన వంటి పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.3,900కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. కూటమి సర్కార్ అవలంబిస్తు వ్యతిరేక విధానాలపై నిరసన తెలుపుతూ విద్యార్థుల పక్షాన ఈ నెల 12న చిత్తూరులో నిరసన ర్యాలీ చేపట్టి కలెక్టర్‌కి వినతి పత్రం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

'నాసా' పోటీల్లో శ్రీచైతన్యకు రాష్ట్ర స్థాయి మొదటి బహుమతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నాసా స్పేస్ పోటీల్లో శ్రీకాళహస్తి పట్టణం జయరామరావు వీధిలో గల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి మొదటి బహుమతి లభించింది. నాసా, ఎన్ఎస్ఎస్ వారు దేశ వ్యాప్తంగా 'లివింగ్ ఇన్ హెల్తీ స్పేస్' పోటీలు నిర్వహించారు. ఇందులో శ్రీచైతన్య పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థులు 'రీజనరేటివ్ అగ్రికల్చర్ బియాండ్ ఎర్త్' అనే అంశంపై చేసిన ప్రాజెక్ట్ తయారు చేశారు. ఇది రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సొంతం చేసుకుంది. ఈ విద్యార్థులను శనివారం శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సన్మానించడంతో పాటు అభినందించారు. ఈ విజయం పాఠశాల మరో అడుగు ముందుకు వేయడానికి ఎంతో సహకరిస్తుందని శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. నేటి కాలం సైన్స్‌తో ముడిపడి ఉందని... విద్యార్థులు ప్రాజెక్టులు చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆయన కోరుకున్నారు. ఈ ప్రాజెక్టు నిర్వహించిన ఎం. అశ్విన్ కుమార్ డి .యువతేజ, వి ముని లిఖిత్, పి. దేవిశ్రీ పాదసాయి, వి. నిహాల్ రామ్, ఎస్. కీర్తి జ్ఞాన, రోహన్ ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేశారు. అతి చిన్న వయసులో నాసా వంటి కార్యక్రమాల్లో విజయాలను పొందడం గొప్ప విషయమని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, అకడమిక్ డీన్ శంకర్, సి.బ్యాచ్ ఇన్చార్జి గిరిజ, నాసా ఇంచార్జి బాలసుబ్రహ్మణ్యం, ఏవో శివకృష్ణమరాజు, అర్చన పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు బ్రాహ్మణ సేవా సంఘ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగినది. ముఖ్య అతిథిగా గూడూరు పట్టణ డీఎస్పీ గీతా కుమారి విచ్చేసి వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని మహిళలకు తెలియజేశారు. తదుపరి సంఘం నిర్వహించిన పాటలు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు, . ఈ సందర్భంగా డిఎస్పీ గీత కుమారినీ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి కమిటీ సంఘ అధ్యక్షులు అనిమెళ్ల శివకుమార్, సెక్రెటరీ చిట్టమూరు శ్రీనివాసరావు, కోశాధికారి విద్యా లలిత, సంఘ సభ్యులు డిబి శ్రీనివాస్, వేపకొమ్మ నరసింహారావు, కడివేటి రామ్మూర్తి , జి శ్రీనివాస్ కుమార్ , పోస్టల్ సుబ్బారావు, రిటైర్డ్ టీచర్ సుబ్రహ్మణ్యం రంగారావు, బ్రాహ్మణ మహిళలు, సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 82కేసులు పరిష్కారం

విశాలాంధ్ర - పాకాల: స్థానిక పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో శనివారం 82 కేసులు పరిష్కారమైనట్లు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాస్ తెలిపారు..నేషనల్ లోక్ అదాలత్ 11 లక్షల 12 వేల రూపాయలు లావాదేవీల గల సివిల్ క్రిమినల్ పెట్టి కేసులుపరిష్కారం అయినట్లు జడ్జి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గౌరీ శంకర్ రాజు, సలీం, రెడ్డప్ప నాయుడు,చంద్రమోహన్,కోర్టు సిబ్బంది మధు, మీన, తదితరులు పాల్గొన్నారు.

స్వశక్తితో ఎదుగుతాం.. అన్ని రంగాల్లో రాణిస్తాం

విశాలాంధ్ర - వి కోట: స్వశక్తితో ఎదిగి అన్ని రంగాల్లో రాణిస్తామని మహిళా విద్యార్థులు పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్ చేరుకొని మానవహారం నిర్వహించారు. మహిళా దినోత్సవ ర్యాలీని స్థానిక అర్బన్ సిఐ సోమశేఖర్ రెడ్డి సిబ్బందితో పర్యవేక్షించారు.

వక్తృత్వ పోటీలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థిని

విశాలాంధ్ర - పలమనేరు: మండలంలోని ఎంపీపీఎస్ పలమనేర్ నార్త్ పాఠశాలకు చెందిన మూడవ తరగతి చదువుతున్న ఇర్ఫాత్ ఫాతిమాకు జిల్లాస్థాయి సైన్స్ దినోత్సవం చిత్తూరులోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నిర్వహించిన వక్తృత్వ పోటీలలో ఆంగ్లంలో వైడయు లైక్ సైన్స్ అను టాపిక్ నందు జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించుకుంది. ఈ బహుమతితో పాటు ప్రశంసా పత్రము జిల్లా సమగ్ర శిక్ష ఎథక సంచాలకులు చేతులు మీదుగా అందుకొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి, బాల సుందరం విద్యార్థిని ఇర్ఫాత్ ఫాతిమా ను మరియు బహుమతి రావడానికి కారకులైన తరగతి టీచర్ ప్రమీల రాణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిరలను అభినందించారు.

మహిళలు లేని సమాజం అంధకారమే

విశాలాంధ్ర - పలమనేరు: ప్రపంచంలో మహిళలు లేని సమాజం అంధ కారమే అని ఏపి,ఫోరం, పర్, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సరస్వతి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా శనివారం పలమనేరు జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు మహిళా నాయకురాలు సరస్వతి అధ్యక్షతన ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. చిలకమ్మా, చంద్రకళ, డివి మునిరత్నం ముఖ్యఅతిథిగా హాజరైనారు. కార్యక్రమంలో సుమతి, శ్రీదేవి, నాగవేణి, అమ్ము, రత్నమ్మ, పూల బుజ్జి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం

విశాలాంధ్ర - పాకాల: సమాజంలోని స్త్రీలకు గౌరవించడం భారతదేశ సాంప్రదాయమని కావలి వారి పల్లి సర్పంచ్ చంగల్ రాయలు పేర్కొన్నారు. శనివారం పాకాల మండలంలోని కావలి వారి పల్లి పంచాయతీలో సర్పంచ్ చంగల్ రాయులు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి, గ్రామ కార్యదర్శి బషీర, వార్డు మెంబర్లు విజయ, వెంకటరత్నమ్మ ,అంగన్వాడి సిబ్బంది ప్రభావతి, దివ్య మహిళా సంఘమిత్ర లక్ష్మీదేవి లను సర్పంచ్ చానల్ రాయలు సన్మానించారు. సమాజాభివృద్ధికి మహిళలు ఎన్నో రకాలుగా దోహదపడుతున్నారని మహిళా దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించి గౌరవించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి ప్రాణ ప్రతిష్ట

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని స్థానిక బజారు వీధులు గల చారిత్రాతకమైన తరాల నాటి వేణుగోపాలస్వామి ఆలయానికి మూడు రోజులపాటు పేద పండితులచే అత్యంత వైభవంగా వేణుగోపాల్ స్వామి ప్రాణ ప్రతిష్ట జరపడానికి గ్రామ పెద్దలు సహకారంతో కార్యక్రమాన్ని జరిగేలా చర్యలు చేపట్టారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సుంచి ఎమ్మెల్యే సహకారంతో పూర్వవైభాన్ని ఆలయాన్ని నిర్మించారు.

ఎంపీపీ లతకు సన్మానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటి నగరం ఎంపీపీ లతాను అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం కార్వేటిన గరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో టీ చంద్రమౌళి, సిడిపిఓ పద్మ సునంద ఎంపీపీని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలు అని రంగా లలో ముందు ఉండాలని పిలుపునిచ్చారు.

శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ,గోవింద పాలెం లోని శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ సందర్భంగా జరిపిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మహిళా లెక్చరర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యం అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొంటారు.

రాస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రేణిగుంట: రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, అనంతరం రాస్ ఆధ్వర్యంలో మహిళా కమ్యూనిటీ భవనమును, స్వయం ఉపాధి శిక్షణ తరగతి భవనంను ప్రారంభించారు. ఇక ముందు కూడా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు సుమతి కేక్ కటింగ్ చేసి, అన్నదానం చేసి ఘనంగా మహిళా దినోత్సవాన్ని వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు మల్లీశ్వరి, రేణుకదేవి, సుప్రజ, కుమారి, అనూష, రమాదేవి, అనిత, సుజాత, చంద్రమ్మ, శ్రీలక్ష్మి, చంద్రకళ, పద్మజ, గజలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా అధికారులు పని చేయాలి

తాగునీటి సమస్యలేకుండా చూడండి - ఎంపీపీ లతబాలాజీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపీడీవో చంద్రమౌళి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి చెందేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, అందుకు అనుగుణంగా ప్రజా ప్రతినిధులు వ్యవహ రించాలన్నారు. వేసవి దృష్ట్య గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు తాగునీటి మోటార్ల మరమ్మత్తులు చేయిం చాలని సూచించారు. ఈ క్రమంలో భాగ ంగా కత్తెరపల్లి పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ భువనేశ్వరి పీహెచ్సీ అటెండర్పై దుండగులు దాడి చేశారని, పీహెచ్సీ విధులు నిర్వహించే సిబ్బందికి రక్షణ లేకుండా పోయిందని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎంపీపీ వెంటనే దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుని రాత్రి పూట ఘస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే జాండ్ల పేట - పచ్చికాపల్లం నడిచే బస్సు సర్వీసు రావడం లేదని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ శేఖర్రెడ్డి చెప్పారు. దీంతీ ఆర్టీ అధికారులతో మాట్లాడి వెంటనే బస్సు సర్వీసు పునరుద్ధించాలని ఆదేశించారు. మండల కేంద్ర ంలో సర్వేయర్ లేరని రైతులు ఇబ్బం దులు పడుతున్నారని. మండలంలో గ్రావెల్ దోపిడి యథేచ్ఛగా జరుగుతు న్నాయని రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని మేజర్ పంచాయతీ సర్పం చ్ ధనంజయవర్మ చెప్పడంతో స్పందించిన ఎంపీపీ అక్రమాలను సహించేది లేదని అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఆర్కేవీ బీపేట పంచాయతీలో లంచం లేనిదే రెవిన్యూ పనులు జరగడం లేదని, పంచా యతీలో ఎం జరిగినా అధికారులు సర్పం చ్ దృష్టికి తీసుకురావడం లేదని, గ్రామ సమీపంలోని ఇసిరెడ్డి గుంటను పూడ్చి కొందరు ఇంటి నిర్మాణం చేస్తున్నా రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని సర్పంచ్ దివ్య సమావేశంలో వివరించారు. సీకాయపట్టెడ నుంచి కొల్లా గుంట గ్రామానికి వెళ్లే మార్గంలో 33 కేవీ లైన్లు చేతికి అందే విధంగా వేలాడుతున్నాయని కొల్లాగుంట ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి వివరించారు. స్పందించి న ఎంపీపీ వెంటనే మరమ్మత్తులు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అలాగే నిత్యం రద్దీగా ఉంటూ వాహనా లు రాకపోకలు జరిగే కార్వేటినగరం వీధుల్లో ఉన్న ఐరన్ విద్యుత్ స్తంభాలను తొలగించాలని సర్పంచ్ ధనంజయవర్మ తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లా డుతూ మూడు నెలలకొకసారి నిర్వహిం చే సర్వసభ్య సమావేశానికి అధికారులు డుమ్మాకొడుతున్నారని, అలాంటి వారిపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటానని తెలిపారు. అధికారులు మండల సమావేశంలో ప్రజా ప్రతినిధు లు తీసుకొచ్చి సమస్యలను వచ్చే సర్వ సభ్య సమావేశంలోపు పరిష్కరించి నివేది క అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్లు, ఎంపీటీలు పలువురు పాల్గొన్నారు.

చదువుతో పాటు పొదుపును నేర్పించాలి

- శ్రీవిద్య కిండర్ గార్డెన్ వేడుకల్లో ఎస్‌బిఐ మేనేజర్ హరీష్ కుమార్

విశాలాంధ్ర - సత్యవేడు: పిల్లలను చదివించడంతోపాటు పొదుపును కూడా నేర్పించే బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నట్టు సత్యవేడు స్టేట్ బ్యాంక్ మేనేజర్ హరీష్ కుమార్ గుర్తు చేశారు.శనివారం స్థానిక శ్రీవిద్య ఇంగ్లీషు హైస్కూల్లో కరస్పాండెంట్ నాగయ్య అధ్యక్షతన ప్రిన్సిపాల్ రాధా పర్యవేక్షణలో రెండు రోజులు పాటు కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్బిఐ మేనేజర్ హరీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే క్రమశిక్షణ అవసరమన్నారు. దీనిపై ఉపాధ్యాయులు కూడా దృష్టి సారించాలన్నారు. ప్రిన్సిపాల్ రాధా మాట్లాడుతూ పిల్లల్లో అంతర్లీనంగా ఉన్న విద్యాసామర్థ్యాలను వెలికి తీయడంలో ఉపాధ్యాయు లు కీలక పాత్ర పోషిస్తున్నట్టు చెప్పారు. తమ విద్యాసంస్థల్లో చదువుతోపాటు కరా టే, డాన్స్ వంటి ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నా రు. పిల్లలను స్కూలుకు పంపించేస్తే సరి పోదని వారికి మానవ విలువలు నేర్పిం చాల్సిన గురుతర బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. పిల్లల స్థాయి నుంచి రోజు వారి పనులు వారే చేసుకునేలా చూడాలన్నారు. కరస్పాండెంట్ నాగయ్య మాట్లాడుతూ చిన్నపిల్లల్లో నూతన ఉత్తేజాన్ని పెంపొందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఏడాది కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేట్ వేడుకలు నిర్వహిస్తున్నట్టు గుర్తు చేశారు.తదనంతరం కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేట్ పిల్లలందరికీ ఎస్బిఐ మేనేజర్ హరీష్ కుమార్, కరస్పాండెంట్ నాగయ్య, ప్రిన్సిపాల్ రాధా తదితరులు అవార్డులను ప్రదానం చేసి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పిల్లలు డాన్సు వేయడంతో అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య వైస్ ప్రిన్సిపాల్ హేమావతి,హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయులు శ్రీలేఖ, సునీల్, వాణి, శ్రీధర్, సాయిలక్ష్మి, రోహిణి, రేఖ, ప్రసన్న, హేమ పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళ సంక్షేమానికి టీడీపీ కృషి

టిడిపి తిరుపతి జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి

విశాలాంధ్ర - గూడూరు: టిడిపి వ్యవ స్థాపకులు నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని తెలుగుదేశం పార్టీ మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమ లు చేసిందని టిడిపి తిరుపతి జిల్లా పార్ల మెంటరీ కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి మహిళా నాయకులు ముందుగా నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న నిత్యశ్రీ అనే చిన్నారితో కలిసి కేక్ కట్ చేసి అందరికీ అందించారు. అనంతరం పలు క్రీడలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీలావతి, శ్రీదేవి,భారతి కల్పన ,సుబ్బమ్మ,తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి వినుత కోటా పురపాలక సంఘంలో పనిచేసే మహిళా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. అదేవిధంగా మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేవారు. వినుత కోటా మాట్లా డుతూ... ప్రతి రోజూ ప్రజల కోసం పని చేస్తూ... గౌరవం, గుర్తింపు నోచుకోని మున్సిపాలిటీ రెల్లీ కార్మికులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు భాగ్యలక్ష్మి, శారద, రాజ్యలక్ష్మి, లక్ష్మి, కవిత, పుష్ప, గాయత్రి, నిర్మల, జనసైనికులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: హైస్కూల్లో ఇంగ్లీష్ టీచర్గా పనిచేస్తున్న పియర్ ఉమాశంకర్, భార్య సరళ దేవి వివాహ దినోత్సవ సందర్భంగా కార్వేటినగరంలోని వృద్ధాశ్రమంలో అన్నదానం వండు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులను తల్లిదండ్రులతో సమానంగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి ఎక్సైజ్ సీఐ లావణ్య, ప్రజానాట్యమండలి తిరుపతి జిల్లా కార్యదర్శి చారులతను సన్మానించారు. సమాజాభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్రను సీపీఐ నేతలు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య, రాష్ట్రోపాధ్యాయ సంఘం తిరుపతి జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి దేవేంద్ర పెరిమిడి, సీపీఐ శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి రొద్ద గోపి, ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి కార్యదర్శి కోగిల మునిచందు, మించల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా గురువులకు సన్మానం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం శ్రీకాళహస్తి పట్టణం ఆక్స్ ఫోర్డ్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న రజిత, కవిత, ప్రేమి, షన్వీరా అనే మహిళా గురువులను ఏఐఎస్ఎఫ్ నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా వారు గురువుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, హనీ, శివ, ఆసిఫ్, ముని బాబు తదితరులు పాల్గొన్నారు.

సిడిపిఓ పద్మ సునందకు సన్మానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చిత్తూరులో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో ఉత్తమ అవార్డు సేవలు అందించిన మహిళలకు సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సిడిపిఓ పద్మ సునందను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మహిళా దినోత్సవ సందర్భంగా చిత్తూరులో ఆమె చేసిన సేవలు గుర్తించి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందించి సన్మానించారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర – తిరుపతి: నాడు ఢిల్లీలో జరిగే ధర్నాను ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి జాతీయ పిలుపు మేర కు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏఐ టీయూసీ కార్యాలయం నందు గోడ పత్రిక ఆవిష్కరణ జరిగినది ఈ సందర్భంగా ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరా ములు మాట్లాడుతూ మార్చి 28వ తేదీ నాడు ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద దేశవ్యాప్త భవన నిర్మాణ కార్మికుల సమస్యలు మరియు సంక్షే మ బోర్డు పునః ప్రారంభించి కేంద్ర ప్రభు త్వం సంక్షేమ బోర్డును నడిపించాలని పెం డింగ్‌లో ఉన్న 46వేల క్లైములకు నిధులు మంజూరు చేయాలని 55 సంవత్సరములు నిండిన ప్రతి కార్మికునికి 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్తో ఢిల్లీలో ధర్నా నిర్వహించబడుతుం దన్నారు ఈ ధర్నాలో జిల్లా.వ్యాప్తంగా కార్మికులు పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికలలో యువగాలం పాదయాత్రలో మేము అధికారంలోకి వస్తానే సంక్షేమ బోర్డును పునవర్ధన చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది 9 నెలల కాలం గడుస్తున్న సంక్షేమ బోర్డు గురించి ఇంతవరకు ప్రకటన చేయకపోవడం చాలా దారుణమని ఇప్పుడు అసెంబ్లీ సమావేశంలో జరుగుతున్న సంద ర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సం ఘాల కలుపుకొని చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని తెలియజేశారు. అలాగే 2014లో టిడిపి ప్రభుత్వం అధికా రంలో ఉండ గా కార్మికులకే పనిముట్లు అంద జేయడం జరిగింది. ఆ పనిముట్లు ఇంకా లేబర్ ఆఫీసు లో తృప్పు పట్టిపో తున్నా యి ఆ పనిముట్లనే వెంటనే భవన నిర్మాణ కార్మికుల కు అందజే యాలని డిమాండ్ చేస్తు న్నాం. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ జిల్లా అధ్య క్షులు చంద్ర శేఖర్ రెడ్డి ఏపీ ప్రజానా ట్యమం డలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచల య్య ఏఐ టియుసి నగర కార్యదర్శి ఎండి రవి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కత్తిరవి శెట్టిపల్లి రవి వైఎస్ మణి గోవింద స్వామి మహేంద్ర, ఉదయ్ కుమార్ రామకృష్ణ రామ చంద్రయ్య రమేష మాల్యాద్రి పాల్గొన్నారు.

ఆధునిక విధానాలతో అధిక దిగుబడులు సాధించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర – పలమనేరు: యాంత్రీకరణ ద్వారా ఆధునిక సాగు విధానంతో రైతులు అధిక దిగుబడులు సాధించాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సూచించారు. పలమనేరు మండలంలోని ఆర్డిఓ ఆఫీస్ నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడిలో స్థిరమైన దిగుబడులు సాధించడానికి ఆచరిం చవలసిన యాజమాన్య పద్ధతులు, చిత్తూరు జిల్లాలో మామిడికి ప్రత్యామ్నాయం గా లాభ దాయకంగా సాగు చేయదగిన పంటలపై కుప్పం, పలమనేరు నియోజకవర్గంలోని రై తు సేవ కేంద్ర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆ యన హాజరయ్యారు. ఈ సందర్భంగా పల మనేరు నియోజకవర్గం లోని 82 మంది రైతులకు 80హెక్టార్ల విస్తీర్ణానికి సంబంధించి ఒక కోటి రూపాయలు విలువ గల సూక్ష్మ సేద్య పరికరాలను ఐదు ఎకరాల లోపు సన్న, చిన్న కారు రైతులకు 90% రాయితీ, ఐదు ఎకరాలు పైబడిన రైతులకు 70 శాతం రాయితీతో అందజేయ దం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి, సూక్ష్మ సేద్య ప్రాజెక్ట్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం, ఉద్యాన సహాయ సంచాలకులు కోటేశ్వరరావు లతో పాటు టీడీపీ నాయకులు ఆర్వీ.బాలాజీ, మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు, కిషోర్ గౌడ, రంగనాథ్, నాగరాజ రెడ్డి, జగదీష్ నాయుడు, రాంబాబు, సుబ్రమణ్యం శెట్టి, శ్రీరాములు, ప్రసాద్ నాయుడు ,మురహర రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు హాజరయ్యారు.

మహిళలు సొంతంగా ఆలోచించగలగాలి

తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప

విశాలాంధ్ర – గంగవరం: మహిళలు సొంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోగలిగి నప్పుడే సాధికారత సాధించినట్లని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప అన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి, జాయినింగ్ దడాట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా 'కళామందిరం'లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ... చదువు కోవడం ద్వారా మాత్రమే సాధికారత సాధ్యమవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పలమనేరు ఏరియాసుపత్రి సూపరింటెండెంట్ డా.మమతారాణి మాట్లాడుతూ.. స్త్రీలు ఆత్మన్యూనత భావాన్ని విడనాడితే వీరికి మించిన శక్తిస్వరూపిణీలు ఎవరూ ఉండరన్నారు.కుటుంబాన్ని సక్రమమార్గంలో నడపగలిగేది కూడా స్త్రీలేనన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు లు పి.తులసీనాథం నాయుడు, జాయినింగ్ ద డాట్ ఫౌండేషన్ నిర్వాహకులు ధనంజయరామకృష్ణలు సింధూ ప్రభాకరన్ , లత, రామలక్ష్మి, నాగేశ్వరి, కళ, శాంతమ్మ, మంజుల, గజలక్ష్మి, చిట్టెమ్మ, ప్రవీణా, ప్రియాంక, హిమబింధు కవిత, సరస్వతి, జయలక్ష్మి, లక్ష్మి, హేమకుమారి, చంద్రాఅరుణ. మల్లేశ్వం. నిర్మలకుమారి, ఉమ, జ్యోతిలను ఉత్తమ మహిళా పురస్కారాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో డా. జనార్ధన్ బెంగుళూరు, ఎం.ఇ.ఓ -2. బాలసుందరం, జొన్న విత్తుల శ్రీరామ చంద్రమూర్తి, చంద్రశేఖరయ్య , మొహిద్దీన్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

కాసిం గాడు కుప్పం పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర – తడ: మండల పరిధిలోని కా రూరు పంచాయతీ ఖాసీం గాడు కుప్పం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యా యుడు పి రఘురామయ్య ఆధ్వర్యంలో కారు సర్పంచ్ శ్రీమతి నిత్య మీనా గారిని, ఏఎన్ఎం పార్వతి గార్లను మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహి ళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రిజర్వేషన్లు కల్పించాయని అందుకు తగ్గట్టుగా మహిళలు కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుండడం సంతోషాయ కమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖన వాక్చాతుర్య పోటీలు నిర్వహించి బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుందరం రెడ్డి, చంద్రారెడ్డి, ఆశా వర్కర్ శశికళ ఉపాధ్యాయులు రఘురామయ్య, ఆశా వర్కర్ సంగీత గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీలుగా పరిగణించాలని అసెంబ్లీలో మాట్లాడిన పుట్టపర్తి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర – పెద్దపంజాణి: అసెంబ్లీ సమా వేశంలో పుటపర్తి మ్మెల్యే మాన్య శ్రీ పల్లె సిం ధూర రెడ్డి వాల్మీకి బోయలను ఎస్టిలుగా పునర్దారణ చేయాలనీ ఆంధ్రప్రదేశ్ అసెం బ్లీలో ప్రస్తావించినందుకు ఆంధ్రప్రదేశ్ వాల్మీ కి కుటుంబ సభ్యుల తరపున పెద్దపంజాణి మండలం వాల్మీకి కులస్తులు శనివారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా వా ల్మీకి సంఘం అధ్యక్షులు గడిదేశి వెంకటర మణ ఎమ్మెల్యేకు హృదయపూర్వక ధన్యవా దాలు తెలిపారు. ఈ సమావేశంలో వాల్మీకి సంఘ గౌరవ అధ్యక్షులు దొరస్వామి నాయు డు, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నేలపల్లి తలారి రమేష్, సమన్వయకర్త మల్లప్ప అధ్య క్షులు హరి, మండలంలోని పంచాయతీలలో వాల్మీకి కుల నాయకులు పాల్గొన్నారు.

నాటు సారా అరికట్టడమే లక్ష్యం

విశాలాంధ్ర – పుత్తూరు: నారాయణ వనం అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ చిత్తూరు. వారి ఆదేశాల మేరకు పుత్తూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ ప్రసాద్ వారు. వారి సిబ్బంది నారాయణవనం మండలం భీముని చెరువు వికె పాళం గ్రామం నందు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భగంగా నాలుగు చక్రాల వాహనంలో మైక్ ప్రచారం నిర్వహించడం జరిగినది. అక్రమ నాటుసారాయి తయారీ విధానాన్ని, నాటుసారా సేవించువారిని పూ ర్తిగా నిర్మూలించే దిశగా అడుగులు వేయ టకు ఈ కార్యక్రమాలను చేయడం జరిగి నది. గ్రామమునందు ఎక్సైజ్ అధికారులు గ్రామస్తులకు అటువంటి అక్రమ నాటుసా రాయి గురించి వాటి దుష్ప్రభావాలగురించి తెలియజేసి తయారీ దారులను మరియు సేవించువారిని పూర్తిగా మాన్పించుటకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగినది సారా తయారీ, విక్రయాలకు,సేవించడం వంటి వాటికి దూరంగా ఉండాలని పుత్తూరు ఎక్సైజ్ సీఐ శ్యాంప్రసాద్ అవగాహన కల్పించడం జరిగిందిఆదాయం కోసం సారా తయారు చేస్తున్నారే తప్ప, ఇతరుల ఆరోగ్యంతో పాటు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నా యన్న వాస్తవాన్ని గ్రహించడం లేదని ఆవే దన వ్యక్తం చేశారు. సారాతో జీర్ణకోశ, నాడీమం డల వ్యవస్థ పూర్తిగా దెబ్బతిం టుందన్నారు. ముఖ్యంగా మహిళలు భర్త లను, పిల్లలను కట్టడి చేయడంతో సారా త యారీ, విక్రయాలను పూర్తిగా అరికట్టవచ్చని తెలిపారు. అనంతరం కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు అంజాద్ బాషా, శివప్రసాద్, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో మహిళలకే అగ్ర తాంబూలం

విశాలాంధ్ర – చిత్తూరు: కూటమి ప్రభుత్వంలో మహిళలకే అగ్ర తాంబూలం దక్కుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నట్లు మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత చెప్పారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డిఆర్డిఏ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని జిజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు అనేక పథకాల ప్రవేశపెడుతుందన్నారు. టైలరింగ్ శిక్షణ ఇచ్చి టైలరింగ్ మిషన్లను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ శ్రీదేవి, నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, తెదేపా నాయకులు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళ దినోత్సవం

విశాలాంధ్ర – పుత్తూరు: నగరి నియో జకవర్గంలో మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా నగరి సిపిఐ పార్టీ కార్యాలయం నందు ఏపీ మహిళా సమాఖ్య సమితి ఆధ్వ ర్యంలో పట్టణ కార్యదర్శి శ్యామల అధ్యక్షతన ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వ హించుకోవడం జరిగింది ఈ సందర్భంగా మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియపరుస్తూ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లా డుతూ మొదటలో శ్రామిక మహిళా దినోత్స వంగా ప్రారంభమైన ఈరోజు మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని ప్రతి పని కనపరు స్తూ ప్రతి కార్యక్రమంలోనూ మహిళలు ముం దున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మండల కార్యదర్శి శ్యామల నాయకురాలు సుజాత చందా మరి సలీనా ఉషారాణి వెంకటమ్మ నగోమి వసంత కుట్టి పార్వతమ్మ లక్ష్మి రూప శిఖా, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య నాయకులు వేలన్ మురళి నాగరాజు సతీష్ శేఖర్ రాజేంద్ర చినరాజు రమేష మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

హెరిటేజ్ డెయిరీలో ఘనంగా మహిళా దినోత్సవం

విశాలాంధ్ర – పుత్తూరు: నారాయణవనం మం డలం కళ్యాణపురం దగ్గర గల హెరిటేజ్ పాల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా జరిగిన కార్యక్రమంలో మహిళా పాడి రైతులు, పాల సేకరణ ప్రతినిధులను శాలువ పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో కళ్యాణపురం డైరీ మేనేజర్ శేఖర్, సూపర్వైజర్ అనిల్ కుమార్ డైరీ సిబ్బంది, శ్రీవిద్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి రేవతి ఉమామహేశ్వర్, మహిళ పాడి రైతులు, పాల సేకరణ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఒక జీవ నది లాంటిది

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: అగ్రవర్ణాల దుర హంకార రాజకీయాలకు బలవుతూ, అటు రాజకీయంగా, ఇటు సామాజికంగా అణచి వేతకు గురైన బడుగు బలహీన వర్గాలను అక్కు న చేర్చుకొని, వారిలో ఆత్మస్థైర్యం నింపిన తెలుగుదేశం పార్టీ – ఒక జీవ నది లాంటిది తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడ చిన నాలుగు దశాబ్దాలుగా అటు ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాని, ఇటు విభజిత ఆంధ్ర ప్రదేశ్ లో గాని తెలుగుదేశం పార్టీ ఎన్నో సం క్షోభాలను ఎదుర్కొని నిలబడిందని, తెలు గుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ యన్టీఆర్ తరువాత ఎవరూ ఊహించని విధంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేశారని తెలిపారు.

బొజ్జలపై నిందలేస్తే యుద్ధం తప్పదు

- నీతి నిజాయితీతో 40 ఇయర్స్ టీడీపీ ఇన్ బొజ్జల ఫ్యామిలీ
- నీ పేజీలు చదివితే అడ్రస్సు గల్లంతు తప్పదు
- మీడియా సమావేశంలో టీడీపీ నేతలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: 'చెరువులు ఆక్రమించి, గుంటలు మింగిన సంస్కృతి నీది. ఎస్సీ, ఎస్టీల భూములు దోచుకున్నావు. నీ బినామీ ఓటేరు భూములు. ఇది చెప్పక రైతులవి వాళ్లకు నేను అండ అంటున్నావు. నీ దగ్గర స్వచ్ఛమైన రికార్డులుంటే భయం ఎందుకు. రాజ్యాంగ బద్ధంగా శాసనసభ్యుడిగా ఎన్నికైన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన దృష్టికి రైతులు తీసుకొచ్చిన ఓటేరు చెరువు ఆక్రమణపై రక్షించాలనే అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎవరి పేరు ప్రస్తావించ లేదు. కానీ ఉలికిపాటు వచ్చింది. ప్రెస్ మీట్లు పెట్టి చేయని తప్పులు చేసినట్లు చూపే ప్రయత్నంలో నిందలేస్తూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు.. ప్రతిపక్షం లేని నాయకుడిగా ఉంటూ వస్తూ ప్రతి ఐదేళ్లకు ఏ పార్టీలో ఎప్పుడు ఉంటాడో తెలియని ఎస్సీవీ తెలుగుదేశం పుట్టుక నుంచి ఉన్నతికి పాటుపడినట్లు చెప్పడం హాస్యాస్పదం. నీతినిజాయితో అభివృద్ధికి మారుపేరుగా నలభై సంవత్సరాల రాజకీయ జీవితంలో తెలుగుదేశం పార్టీలో మచ్చలేని బొజ్జల కుటుంబం పార్టీ శ్రేణులకు అండగా ఉంది. ఏ రోజూ నీ అనుచరులకు తప్ప పార్టీ కార్యకర్తలకు మేలు చేయని నీ రాజకీయ జీవితం మొత్తం అవినీతి, స్వార్థపూరితమంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఘాటైన వ్యాఖ్యలు చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవనంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పలువురు టీడీపీ నాయకులు తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ నీతి నిజాయితీకి బొజ్జల కుటుంబం మారు పేరు అంటూ పెట్టిన ప్రెస్ మీట్లలోనే ప్రస్తావించి అదే ప్రెస్ మీట్లో ఆ కుటుంబ సభ్యులపై నిందమోపే ప్రయత్నం చేయడంలోనే ఎస్సీవీ నాయుడు నిజస్వరూపం తేలిపోయిందన్నారు. సత్యవేడు ఇంచార్జిగా పలు అవకాశాలు కల్పించి రాజకీయంగా భిక్షపెట్టిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపైనే 2004లో కాంగ్రెస్ పార్టీలో చేరే సమయంలో అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. తర్వాత పదేళ్లు కాంగ్రెస్ తో అంటకాగి 2014లో మళ్లీ టీడీపీలో చేరి అదే కాంగ్రెస్ పై విమర్శలు చేశారని చెప్పారు. మళ్లీ టీడీపీని వీడే సమయంలో కూడా నారా చంద్రబాబుపై విమర్శలు చేసి వైసీపీలోకి అడుగుపెట్టారని తెలిపారు. అయినా క్షమించి మళ్లీ టీడీపీకి వస్తానంటే చంద్రబాబు ఆహ్వానించారని చెప్పారు. ఆ సమయంలో షరతులు లేకుండా పార్టీలోకి రావాలని చెబితే అంగీకరించి ఆఖరి సమయంలో టిక్కెట్టు కావాలని వరాన్ని కుడగట్టిన విషయం అందరికీ తెలుసునన్నారు. శ్రీకాళహస్తిలో ఏనుగులగుంట వద్ద నున్న ఎస్టీల భూములు ఆక్రమించిన విషయాన్ని లేవనెత్తారు. అలాగే పలు చెరువులు, గుంటలు బినామీలతో మింగేశారని ఆరోపించారు. అయినా ఏ రోజూ నాడు స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కక్షసాధింపు చర్యలు చేయలేదనే విషయాన్ని గుర్తెరగాలని సూచించారు. ఇది మరచిపోయి గోపాలన్న కుమారుడు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభివృద్ధిలో దూసుకుపోతూ కనీవినీ ఎరుగనిరీతిలో శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను జనరంజకంగా నిర్వహించి ప్రజాభిమానాన్ని చురుగొనడంతో జీర్ణించుకోలేక అవాకులు చావాకులు పేలుతున్నారని ఎద్దేవా చేశారు. స్థాయికి దిగజారి సలహాలు తీసుకునేదాక పరిస్థితి తెచ్చుకోవద్దని సునితంగా హెచ్చరించారు. ఓటేరు చెరువు భూమి ఆక్రమణల విషయమై పలువురు రైతులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకు రావడంతో ఆ భూములను పరిరక్షించాని అసెంబ్లీలో ప్రస్తావించారని తెలిపారు. కానీ ఆ చెరువు ఆక్రమణలకు సంబంధించి ఎవరిపేర్లు చెప్పకపోయినా గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే నేనే.. నేనే అంటూ ఎస్సీవీ భుజాలు తడుముకోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. బినామీలను రైతులుగా చూపి అండగా ఉన్నానంటూ ప్రచారం చేసుకుంటున్న ఎస్సీవీ నిజస్వ రూపం చెప్పకనే తెలియజేస్తోందన్నారు. ఆ భూమిలు ఆక్రమితం కాకుండా స్వచ్ఛమైన రికార్డులు ఉండి రైతులవే అయితే ఎస్సీవీకి అసెంబ్లీ ప్రస్తావనతో ఎందుకు భయం పుట్టుకొచ్చిందని నిలదీశారు. ఎక్కడ తప్పులు బయటకొస్తాయని ఎక్కడో చంద్రగిరి నియోజకవర్గంలోని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో సుధీర్ రెడ్డి మ్యాచ్ ఫిక్సింగ్ అని లేనిపోని నిందలు మోపడం ద్వారా వ్యవహారాన్ని తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీకి చెందిన భాస్కర్ రెడ్డితోపాటు ఆ పార్టీలోని పలువురితో నేటికీ వైసీపీలో ఐదేళ్లు పనిచేసిన ఎస్సీవీకి సంబంధాలున్న విషయం అందరికీ తెలుసునన్నారు. విచక్షణ కోల్పోయి సంకలు నాకుతున్నారంటూ ఎస్సీవీ చేసిన వ్యాఖలను తీవ్రంగా ఖండించారు. ఇప్పుడు టీడీపీలోకి వచ్చిన ఎస్సీవీ ఇప్పటికీ వైసీపీలో ఎంత మంది సంకలు నాకుతున్నారో చెప్పించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. గత వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డితో నేటికీ బంధం బలంగా ఉందనేందుకు ఆయన గారి రాక్షస పాలనపై అభినందనలు కురిపించడంతోనే తేటతెల్లమైందన్నారు. అభివృద్దే అజెండాగా ముందుకు వెళుతున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తొమ్మిది నెలల పాలనపై వంద పేజీలలో ఒక్కపేజీనే చదివానని మిగిలిన పేజీలు వారం వారం చదువుతానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్సీవీ పేజీల పుస్తకం విప్పితే ఆయన అడ్రస్సు గల్లంతు అవుతుందని స్పష్టం చేశారు. వ్యభిచార రాజకీయాలతో ఉనికిని కోల్పోకుండా హుందా రాజకీయాలు చేయాలని హితవు పలికారు. ఇప్పటికీ పార్టీలో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు ఎస్సీవీపై గౌరవం ఉందని, బొజ్జల కుటుంబంపై నిందారోపణలు చేస్తే యుద్ధం తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, పాల సొసైటీ మాజీ చైర్మన్ రావిళ్ల మునిరాజా నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, గాలి చలపతి నాయుడు, షాకీర్ అలీ ,శ్రీకాళహస్తి మండల పార్టీ అధ్యక్షులు కామేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి,మిన్నల్ రవి,పేట బాలాజీ, నాగరాజు నాయుడు, కాసారం రవేష్, గాలి మురళి నాయుడు, బత్తి రెడ్డి, బుజ్జి నాయుడు, మునస్వామి నాయుడు, ప్రతాప్ రెడ్డి,చిన్న రెడ్డి,బాబు నాయుడు, తిరుపతి పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య, ఎస్సీ సెల్ నాయకులు గాదిపాకుల గోపి, అశ్వార్థమ, షాకీర్ అలీ, దుర్గా, వినయ్,కృష్ణ యాదవ్, రాజా, చరణ్, సుబ్రహ్మణ్యం నాయుడు, సుమతి, మల్లీశ్వరి, రేణుకమ్మ, కుమారి, సుప్రజ, రమాదేవి, అనూష, ప్రతా ప్, శోభన్, మునిరజా యాదవ్, ఎం.ఎస్. రెడ్డి, రామచంద్రయ్య, విజయ్ పాల్గొన్నారు.

మహిళా ప్రధానోపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.లక్ష్మీనారాయణ మూర్తి, వాకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ వాకర్ గవర్నర్ రావిళ్ళ మాధవ నాయుడు ఆధ్వర్యంలో ఈరోజు పుత్తూరు ఎస్‌హెచ్‌ఓ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మానితులందరికీ సాలువాలు, స్వీట్ ప్యాకెట్లు అందజేయడం జరిగింది. ఈ విశిష్టమైన కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్, ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాసులరెడ్డి, సెక్రటరీ ఏ. రఫీ ట్రెజరర్ గుణశేఖర్ రెడ్డి, సెక్రటరీ మునికృష్ణయ్య, ఇంటర్నేషనల్ ట్రెజరర్ పి.ఎస్. కృష్ణంరాజు, అలాగే ఆర్ముగము, గోపి నారాయణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు, మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ మహిళా శక్తీకరణ, విద్య, సమానత్వం పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మహిళల పాత్ర సమాజ అభివృద్ధిలో ఎంతగానో కీలకమని, వారి ప్రోత్సాహానికి నిరంతరంగా మద్దతుగా ఉండాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు, మహిళా ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

జనసేనలోకి కాపు నేతలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: కాపునాడు నాయకులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో కాపునాడు శ్రీకాళహస్తి అధ్యక్షులు గరికపాటి చంద్ర, దిపూరు భాస్కర్, కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పగడాల ప్రతాప్, కాపునాడు టౌన్ ప్రెసిడెంట్, పగడాల సుధాకర్, కాపునాడు పట్టణ గౌరవ అధ్యక్షులు తలిశెట్టి బాలాజీ, సురేష్ బాబు, షేక్ మహమ్మద్ బాషా తదితరులను జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ పార్టీ కండువా కప్పి జనసేనపార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, కాపునాడు తిరుపతి పార్లమెంటరీ అధ్యక్షులు అరిగల వేణు, ఈర్ల చిరంజీవి, లీలదర్, శశి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదికి అవార్డు

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు సీనియర్ న్యాయవాది దాచేపల్లి వెంకటేశ్వరరావు బ్యాంకులకు ఋణ గ్రహీతలు కట్టవలసిన బాకీలు, రాబట్టు నిమిత్తం గూడూరులో నేషనల్ లోక్ అదాలత్‌లో గత కొన్ని సంవత్సరాలుగా బ్యాంకులకు సేవలు అందిస్తూ, లోకదాలత్ బెంచ్ కి ,బ్యాంకులకు వారధిగా వ్యవహరిస్తూ చాలా కేసులను పరిష్కరించడం జరిగింది. అతని సేవలను గుర్తించి ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మి పర్వీన్ సుల్తానా బేగం నేషనల్ లోక్ అదాలత్, ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయ వాది వెంకటేశ్వరరావు కి అవార్డును అందజేయడం జరిగింది.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని స్థానిక ఎస్సై విశ్వనాధ్ నాయుడు కోరారు. మండలంలోని ప్రజా ప్రగతి ట్రస్ట్, చెంచులక్ష్మి మ్యాక్స్ కార్యాలయము నందు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై విశ్వనాధ్ నాయుడు హాజరయ్యారు.. తర్వాత ప్రజాప్రగతి ట్రస్ట్ చైర్మన్ శ్రీని వాసులు మాట్లాడుతూ ప్రజాప్రగతి ట్రస్ట్ 1983వ సంవత్సరం నుండి మహిళలకు జీవనోపాది కల్పించడం మరియు విద్య, వ్యవసాయానికి సంబందించిన కార్యక్రమాలలో తమ వంతు కృషి చేస్తున్నా మన్నారు. తర్వాత చెంచులక్ష్మి మ్యాక్స్ అధ్యక్షురాలు అనితాలక్ష్మీ మాట్లాడుతూ చెంచులక్ష్మి మ్యాక్స్ ద్వారా మహిళలు ఆర్దికంగా అభివృద్ధి కోసం రుణాలు అందిస్తున్నా మన్నారు. వీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా సంఘం సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజా ప్రగతి ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఆర్టీసీ డిపో కండక్టర్‌గా రత్న

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో డిపో కండక్టర్ పనిచేస్తున్న .రత్న శనివారం ఉత్తమ మహిళా కండక్టర్ అవార్డు అందుకున్నారు, రోడ్ ట్రా న్స్పోర్ట్ కార్పోరేషన్ వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా తిరు పతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్ర త్యేక కార్యక్రమంలో ఉత్తమ సేవలు అం దిస్తున్న ఐదుగురు మహిళలను ఎంపిక చేసి వారిని సన్మానించి సత్కరించి అవార్డులు అందించారు.

కుంట్రపాకం టిడిపి ఇన్చార్జ్ రామమూర్తి రెడ్డి మృతి బాధాకరం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం పరిధిలోని కుంట్రపాకం గ్రామానికి చెందిన టీడీపీ ఇన్చార్జి రామమూర్తి రెడ్డి మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి శనివారం రామమూర్తి రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియలలో పాడే మోసి అభిమాని రుణం తీర్చుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పనపాకం పంచాయతీలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా పనపాకం పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని మహిళా నేత పులివర్తి సుధారెడ్డి ప్రారంభించారు.ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా చంద్రగిరి మండలం లోని 1283 స్వయం సహాయ సంఘాలకు నిర్వహించిన ఆటల పోటీలను తిలకంచి విజేతలకు పులివర్తి సుధా రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేసారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా పనపాకం గ్రామపంచాయతీలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మహిళలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలి

సమాజ వికాసానికి, సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం: కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతిరోజు మహిళా దినోత్సవంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రం నందు ఐ సి డి ఎస్ డి ఆర్ డి ఏ, మెప్మా ,జిల్లా మహి ళా సమాఖ్య సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ మహిళలందరూ ప్రతి రోజున మహిళా దినోత్స వంగా జరుపుకునే విధంగా గౌరవంగా ఆత్మస్థై ర్యంతో ముందుకు సాగాలని తెలిపారు. ప్రతి పురుషుడు మహిళల పట్ల గౌరవంతో మెలగాలని, మహిళా సాధికారతకు తోడ్పడాలని తెలిపారు. ప్రతి రోజు మహిళలు వారు చేసే పనిలో వారికి అవకాశం ఉన్నంత వరకు ఒంటరి మహిళలకు సాయం చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. సమాజ వికాసానికి సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. నగర మేయర్ అముద మాట్లాడుతూ ఆడపిల్లలు పుడితే భాధ పడే స్థాయి నుంచి ఆడపిల్లలు పుడితే గర్వించే స్థాయికి వచ్చామని, ప్రతి స్త్రీ తమ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. పూతల పట్టు శాసనసభ్యులు కె.మురళీ మోహన్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలను తెలిపారు. ఈ ప్రపంచం యావత్తూ మహిళల మీద ఆధారపడి, మహిళల చేత నిర్మించబడి, మహిళల వలన అభివృద్ధి చెందుతుందని, ప్రతి కుటుంబంలో మహిళ ప్రత్యేక పాత్ర పోషిస్తుందనన్నారు. ఇంటి ప్రగతి, అభివృద్ధి, సంక్షేమం వంటివి మహిళల పైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. మహిళలు మనోధైర్యంతో బతకాలని కనికరంతో కాదని, ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు పురుషులతో పాటు సమానంగా ఆస్తి హక్కు కల్పించారనన్నారు. మన రాష్ట్రంలో మహిళల ప్రగతికి మార్పు ప్రథమంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు తో మొదలైందని, మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతిరోజు మహిళలు గౌరవింపబడాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, మహిళల అభివృద్ధికి కృషి చేసే నాయకుడు మన ముఖ్యమంత్రిని చెప్పారు. చుడా చైర్మన్ కటారి హేమలత మాట్లాడుతూ. ప్రతి స్త్రీ మనకు మనం గౌరవించుకుంటూ ప్రతి పనిని సంకల్పంతో చేయడం వల్ల ముందంజలో ఉంటామని, మహిళలంటే బహుగుణ ప్రతిభ కలిగినవారని, ఎటువంటి విషయం అయినా పలు కోణాలలో ఆలోచించి సమస్యలను పరిష్కరించ గలుగుతారని, మహిళలకు విద్య, ఉద్యోగం, భద్రత కల్పించడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని, రాబోయే రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటారని, ప్రతి ప్రతి పురుషుడికి మహిళ ఒక తల్లిగా, ఒక చెల్లిగా, ఒక భార్యగా, ఒక అక్కగా ప్రత్యేక స్థానంలో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ భారతి డి సి హెచ్ ఎస్ వరలక్ష్మి డి ఎం హెచ్ ఓ సుధారాణి.టి డి పి రాష్ట్ర మహిళా నేత వై.వి.రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం లో నగర మేయర్,చుడా చైర్మన్ మహిళా జిల్లా అధికారులైన డిఆర్డిఏ ఐసిడిఎస్ పిడి లు శ్రీదేవి, వెంకటేశ్వరి,డిఎం హెచ్ ఓ డాక్టర్ సుధారాణి డి సి హెచ్ ఎస్ డాక్టరు ప్రభావతి, డి డి ఐ ఎన్ పి ఆర్ పద్మజ లను సన్మానించారు. అనంతరం డిఆర్డిఏ, ఐసిడిఎస్, మెప్మా, జిల్లా మహిళా సమాఖ్య లలో ఉత్తమ పని తీరు కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డి ఆర్ డి ఏ ద్వారా 576 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రూ.97 కోట్ల 72 లక్షలు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 3740 మంది పట్టణ స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 28.93 కోట్లు చెందిన మెగా చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు.

ఓటేరు చెరువును అడ్డగోలుగా ఆక్రమిస్తే సహించేది లేదు

సీఎం,డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్తాం: దేవర మనోహర్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నంబర్ 370, 376, 377లలో 36.34 ఎకరాల భూమి చెరువుగా ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నప్పటికీ భూ ఆక్రమణ దారులు దోచేయడానికి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు శనివారం జనసేన పార్టీ నేతలు ఓటేరు చెరువు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ దేవర మనోహర్ మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి చెరువును అడ్డగోలుగా ఆక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అక్రమార్కులకు సహకరించే రెవెన్యూ అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఓటేరు చెరువు దురాక్రమణను సీఎం,డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకువెళతానన్నారు. కొందరు రెవెన్యూ అధికారుల అవినీతికి కోట్ల రూపాయల చెరువు కబ్జా జరుగుతుంటే చూస్తు జనసేన పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. ఈ చెరువును కాపాడేందుకు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కూడా కలుస్తామని, స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి కూడా తీసుకువెళ్తామన్నారు. చెరువు ఆక్రమణ ఆపేంత వరకు పోరాడుతామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామన్నారు. చెరువును కాపాడటం ప్రభుత్వానికి చేతకాకుంటే...ఆక్రమణ దారుల పరం చేస్తామంటే ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించబోమని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ నుంచి మండల తహశీల్దారు వరకు ఓటేరు చెరువును కాపడటంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక జనసేన పార్టీ నేత బీగాల చంద్రమౌళి, మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెంకట రాయల్ తో పాటు పెద్ద ఎత్తున జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా సర్వసభ్యసమావేశం

పలు శాఖల అధికారులు గైర్హాజరు • బినామీ హాజరు • నిబంధనలకు తిలోదకాలు

విశాలాంధ్ర - వెదురుకుప్పం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్యసమావేశం తూతుమంత్రంగా నిర్వ హించారు. ఈ సమావేశం ఎంపీపీ నాగరాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం కు ఆయా శాఖల అధికారులకు ముందస్తు సమాచారం వున్నా హాజరు కాకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు కొన్ని శాఖలు వాళ్ళు హాజరు కాకపోవడంతో తూతుమంత్రంగా కొనసాగిందని సభ్యులు ఆరోపిం చారు. ఈసందర్భంగా జెడ్పిటిసీ సభ్యులు సుకుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు తెలియకుండా అభివృద్ధి పనులు మంజూరు చేస్తున్నారని అన్నారు. సర్పంచ్ లకు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం పై ప్రశ్నించారు. కోఆప్షన్ సభ్యులు వెంకటేష్ మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ సంక్షేమాలు ఎప్పటికప్పు డు స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియజేసి సమన్వయం తో ముందుకె ళ్లాలన్నారు. ఆలా కాకుండా కొన్ని శాఖల అధికారులు సర్వసభ్య సమావేశాలకు హాజరు కాలేదని అన్నారు. ప్రతిసారి పూర్తిస్థాయిలో అధికారులు హాజరుకాలేదని వాపోయారు. వెదురుకుప్పం సర్పంచ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గ్రామ రెవెన్యూ అధికారి రెగ్యులర్ వాళ్ళని నియమించాలన్నారు. దేవరగుడిపల్లి సర్పంచ్ ఆశీర్వాదం మాట్లాడుతూ అధికారులు సర్పంచ్ లకు ప్రాధాన్యత ఇవ్వడం లేద న్నారు. ఇదిలా ఉండగా సర్వసభ్యస మావేశం కు నిబంధనలు ఉల్లం ఘించి బినామీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అమరనాథ్, మండల విస్తరణ అధికారి పురుషోత్తం, సూపరిండెంట్ నాగమణి, డిప్యూటీ తహసీల్దార్ కోమల, వైద్యశాఖ అధికారి దాము, ఎపిఓ ఇందు, ఐసిడిఎస్ సుపరువైసర్ శకుంతల, ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళ అభివృద్ధి ద్వారానే...

సమాజ అభివృద్ధి సాధ్యం

- దేశవ్యాప్తంగా మహిళలకు అన్ని రంగాలలో రిజర్వేషన్ కల్పించాలి

విశాలాంధ్ర -తిరుపతి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల బిసి సంక్షేమ హాస్టల్లో నేటి సమాజంలో మహిళలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్లు మీద సదస్సును ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎస్ టి యు మహిళా జిల్లా కన్వీనర్ రేణుకా దేవి, ఎం ఆర్ పల్లి సిఐ చిన్న గోవిందు గారు పాల్గొని విద్యార్థుల గురించి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో అన్ని రంగాలలో మహిళలకు సమానంగా రిజర్వేషన్లు కల్పించాలని మహిళల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పడాలని. ఈరోజు మహిళా హక్కులే మానవ హక్కులని వారు తెలిపారు. విద్యార్థినిలు చదువుల శ్రద్ధ పెడితే వారి కుటుంబంతోపాటు సమాజం అభివృద్ధి అవుతుందన్నారు. ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో మహిళలు పాత్ర చాలా కీలకమైనదని వారు తెలిపారు. సోషల్ మీడియాలో అమ్మాయిల జాగ్రత్తగా ఉండాలని, సైబర్ క్రైమ్ లో మోసపోవద్దు అని జాగ్రత్తలు తెలిపారు, విద్యార్థులలో చదవెంతో విలువైనదని అలాంటి చదవని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఉన్నత శిఖరంకు ఎదగాలని తెలిపారు. విద్యార్థుల చదువులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అమ్మా యిలకు పెళ్లి, వరకట్నం కంటే చదువే ప్రధానమనే దృక్పథం నేటి అనే కుటుంబాలలో చైతన్యం రావాలని అలాంటి కృషి అందరూ చేయాలని వారు మాట్లాడారు. ఈరోజు రాష్ట్రంలో అన్ని రంగాలలో కూడా మహిళలను ముందుకు రానివ్వాలని . సమాన మైనటువంటి హక్కులను మహిళలకు కల్పించాలని వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలిపారు. మహిళల పట్ల విష సంస్కృతికు వ్యతిరేకంగా, వివక్ష తపై నిరంతరం గలం ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు, మహిళా హక్కులే మానవ హక్కు లుగా విస్తృతంగా తీసుకుల్లాలని వారు అన్నారు. అమ్మాయిలకు చదువుకే అవకాశాలు చాలా ఉన్నాయని బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈరోజు అనేక రంగాలలో విద్యార్థులు చాలా గొప్ప స్థాయిలో ఉన్నారని మీరు కూడా ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు. మహిళల విద్య కోసం నిరంతరం సమాజంలో అనేక మంది సావిత్రి బాయి పూలే లాంటి గొప్పవారు కృషి చేయడంతోనే నేడు కొంతవరకు విద్యా మహిళలు చదువుతున్నారని అలాంటి వారి స్ఫూర్తితో నేడు మరింత అమ్మాయిలకు చదువు కోసం పాటుపడాలని ఆశించారు. ఈనాడు మహిళలు భవిష్యత్తు తరాల వారికి ఆదర్శం కావాలని వారు తెలిపారు. ఈ సదస్సులో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు నాగరాణి గారు,కార్యదర్శి చిన్నం పెంచలయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చలపతి, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ చిన్నం ప్రతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రనాయక్, మోహన్, అశోక్,ప్రజానాట్యమండలి నాయకులు దప్పుసూరి, హరి, గుజిరి వ్యాపారుల సంఘం జిల్లా నాయకులు అల్లా బక్షు తదితరులు పాల్గొన్నారు.

డా. ఎం.ఆర్. దొరస్వామి నాయుడి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - కుప్పం : పీఈఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ స్థాపకుడు డా. ఎం.ఆర్. దొరస్వామి నాయుడు స్మారకార్థం పీఈఎస్ మెడికల్ కాలేజీ లో సంతాప సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఈఎస్ మెడికల్ కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు హాజరై, డా. దోరేశ్వామి విద్యా రంగానికి చేసిన విశేష సేవలను, వారి అసమాన కృషిని మరియు విశిష్ట దృక్పథాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పీఈఎస్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మరియు డీన్ డా. హెచ్.ఆర్. కృష్ణ రావు మాట్లాడుతూ, డా. ఎం.ఆర్. దొరస్వామి నాయుడు గారి ధ్యేయం, పట్టుదల మరియు కృషి వల్లే పీఈఎస్ గ్రూప్ దేశంలోనే ప్రఖ్యాత విద్యా సంస్థగా ఎదిగింది అని పేర్కొన్నారు. విద్యలో నాణ్యత, పరిశోధన మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఆయన చూపిన దారి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. సంతాప కార్యక్రమంలో పీఈఎస్ మెడికల్ కాలేజీ సీనియర్ అధ్యాపకులు మరియు సిబంది మాట్లాడుతూ, డా. ఎం.ఆర్. దొరస్వామి నాయుడు అద్భుత నాయకత్వాన్ని, విద్యాపరమైన సంస్కరణలను, విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి పట్ల ఉన్న ఆయన అంకితభావాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా అందరూ నిమిషం పాటు మౌనం పాటించి, చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘన నివాళి అర్పించారు.